క్లుప్తంగా

రాములోరి రథయాత్ర



మహిళల కోలాట ప్రదర్శన

జ్యోతినగర్: శ్రీసీతారామ చంద్రస్వామి రథ యాత్ర కనుల పండువగా కొనసాగింది. ఆదివారం రాత్రి రామగుండం కార్పొరేషన్ ఐదో డివిజన్ మల్కాపూర్ గ్రామంలో రాములోరి కల్యాణం ఉదయం నిర్వహించగా రాత్రి రాములోరి ఉత్సవమూర్తుల ఊరేగింపు కోలాట ప్రదర్శనలతో కొనసాగింది.

బలహీనవర్గాల అభివృద్ధే ధ్యేయం



క్షీరాభిషేకం చేస్తున్న కొత్త శ్రీనివాస్

మంథని: బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయమని మంథని సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. మంథని మండలం పుట్టపాకలో గ్రామశాఖ అధ్యక్షుడు చాట్లపల్లి సంతోష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు చిత్రపటానికి ఆదివారం క్షీరాభిషేకం చేశారు. మండలంలోని ఎక్లాస్‌పూర్‌లో గ్రామశాఖ అధ్యక్షుడు బొడ్డు శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యం తదితరులు ఉన్నారు.

వెంకట్రావుపల్లిలో సన్నబియ్యం పంపిణీ

యైటింక్లయిన్‌కాలనీ: రామగిరి మండలం వెంకట్రావుపల్లి గ్రామ పంచాయతీ పరిధి కేకేనగర్ గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ నాయకులు సన్నబియ్యం పంపిణీ చేశారు. మాజీ వైస్ ఎంపీపీ బెల్లంకొండ విజేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ చాట్ల సదానందం, తిరుపతి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ డ్రైవర్లకు కనీస వేతనం చెల్లించాలి

జ్యోతినగర్: రామగుండం ఏరియాలోని ట్రాక్టర్ డ్రైవర్లకు యజమానులు కనీస వేతనం రూ.24వేలు చెల్లించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు చిలుక శంకర్ డిమాండ్ చేశారు. ఆటోనగర్‌లోని ఎన్టీపీసీ రామగుండం ఏరియా మోటార్ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నిత్యావసర ధరలు పెరుగుతున్న క్రమంలో డ్రైవర్లకు సైతం కనీస వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈనెల 30న వేతన ఒప్పంద కాలపరిమితి ముగుస్తుందని, కొత్త వేతన ఒప్పందం చేసుకోవాలని యజమానులకు డిమాండ్ నోటీసు అందించేందుకు తీర్మానం చేస్తున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో గుండు రాజన్న, కొమురన్న, మురళి, శ్రీనివాస్, సురేశ్, తిరుపతి, స్వామి, సంజీవ్, రమేశ్ పాల్గొన్నారు.

కరాటే బెల్టులు ప్రదానం

ధర్మారం: ధర్మారం వ్యవసాయ మార్కెట్ యార్డులో ఆదివారం సాయంత్రం జరిగిన కుంగ్‌ఫూ కరాటే బెల్టు ప్రదానోత్సవంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లావుడ్య రూప్లానాయక్, ఎస్సై శీలం లక్ష్మణ్ పాల్గొని యువకులకు బెల్టులు ప్రదానం చేశారు. వారు మాట్లాడుతూ ప్రతీఒక్కరు మార్షల్ ఆర్ట్స్, కరాటే నేర్చుకోవాలన్నారు. 120 మంది విద్యార్థులకు బెల్టులు, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.

పుట్ట నారాయణ వర్ధంతి

గోదావరిఖనిటౌన్: పోలీసుల కాల్పుల్లో అమరుడైన సింగరేణి కార్మికుడు పుట్ట నారాయణ 47వ వర్ధంతి సభ శనివారం రాత్రి స్థానిక మార్కండేయకాలనీలోని స్నేహసాహితీ గ్రంథాలయంలో నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం స్పందించి పుట్ట నారాయణ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. పుట్ట నారాయణ సోదరుడు పుట్ట రాజన్న ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో రిటైర్డ్ ఎస్సై ఎరుకల పోశం, రవి, లక్ష్మీనారాయణ, ఉదయ్, హరీశ్, తిరుపతి, నర్సింగరావు, చారి పాల్గొన్నారు.

ఆపరేషన్ కగార్‌ను తక్షణమే నిలిపివేయాలి

రామగుండం: ఛత్తీస్‌గఢ్‌లో కొనసాగుతున్న ఆపరేషన్ కగార్‌ను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ 8న హైదారాబాద్‌లో నిర్వహించే ప్రజాధర్నాను జయప్రదం చేయాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ కోరింది. పట్టణంలోని అంబేడ్కర్ కూడలిలో ఆదివారం ప్రజాధర్నా పోస్టర్‌ను ఆవిష్కరించారు. న్యూడెమోక్రసీ ప్రతినిధులు మేర్గు చంద్రయ్య, కొల్లూరి మల్లేశ్, బొంతు ఆనంద్, ఆలకుంట దేవయ్య, రాజు, నసీరొద్దీన్, తిరుపతి, అంజయ్య, లింగయ్య, రాములు ఉన్నారు.

రమణీయం.. సీతారామ కల్యాణం



ఫెర్టిలైజర్‌సిటీ: ఆర్ఎఫ్‌సీఎల్ టౌన్‌షిప్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో సీతారామ కల్యాణం



పెద్దపల్లిరూరల్: నిట్టూరులోని రామాలయంలో..



రామగుండం: కల్యాణ వేడుకల్లో ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్



మంథని: రామాలయంలో కల్యాణం జరిపిస్తున్న బ్రాహ్మణులు



ధర్మారం: ఆలయంలో ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌ను సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

శ్రీరామ జయరామ.. జయజయ రామ అంటూ శ్రీసీతారాముల కల్యాణోత్సవం ఆదివారం జిల్లాలోని రామగుండం, పెద్దపల్లి, మంథని నియోజకవర్గాల్లోని ఆలయాల్లో కనుల పండువగా నిర్వహించారు. శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా అర్చకులు సీతారామచంద్రస్వామి కల్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కల్యాణం వీక్షించారు. అనంతరం నిర్వాహకులు భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. బజరంగ్‌దళ్, విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.

– సాక్షి నెట్‌వర్క్



గోదావరిఖనిటౌన్: కల్యాణానికి తరలివచ్చిన భక్తులు



ముత్తారం: అడవిశ్రీరాంపూర్‌లో..



రామగుండం: హాజరైన భక్త జనం



పెద్దపల్లిరూరల్: స్టేషన్‌రోడ్డు హనుమాన్ ఆలయంలో..



రామగిరి: నవాబ్‌పేటలో..



సుల్తానాబాద్‌రూరల్: కల్యాణం జరిపిస్తున్న పండితులు



సుల్తానాబాద్: సీతారాముల కల్యాణం



జ్యోతినగర్: ఎన్టీపీసీ పీటీఎస్‌లో పూజలు చేస్తున్న ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్‌కుమార్ సామంత



జూలపల్లి: భక్తాంజనేయస్వామి ఆలయంలో..



యైటింక్లయిన్‌కాలనీలో బైక్ ర్యాలీ



యైటింక్లయిన్‌కాలనీ: కల్యాణం జరిపిస్తున్న అర్చకులు



కమాన్‌పూర్: గుండారంలో..



పాలకుర్తి: కురుమపల్లి గ్రామంలో..



ఎలిగేడు: రాములపల్లి(ర్యాకల్‌దేవుపల్లి) ఆలయంలో స్వామివారి దర్శనానికి బారులు తీరిన భక్తజనం

పేదల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

గోదావరిఖని: పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ముందుకు సాగుతోందని రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్‌ఠాకూర్ అన్నారు. స్థానిక 49వ డివిజన్‌లో ఆదివారం సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించారు. సన్నబియ్యం పథకం సమర్థవంతంగా కొనసాగించడంపై ప్రభుత్వం దృష్టిసారించిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభించిందన్నారు. నాయకులు ఫక్రుద్దీన్, రియాజుద్దీన్, షాహెద్, సురేశ్, ఉపేందర్, చారి, అజ్జు, సుష్మిత పాల్గొన్నారు.



గోదావరిఖని: సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్

ఆలయాన్ని ఆధునీకరిస్తా

రామగుండం: శ్రీసీతారాముల సాక్షిగా చెప్తున్నా.. రామగుండంలో 800 మెగావాట్ల నూతన విద్యుత్ కేంద్రం తీసుకువస్తున్నా.. ఆ మరుక్షణమే శ్రీభక్తాంజనేయస్వామి ఆలయాన్ని రూ.50లక్షలతో ఆధునికీకరిస్తా అని ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. రామగుండం పట్టణంలోని శ్రీభక్తాంజనేయస్వామి ఆలయంలో జరిగిన శ్రీసీతారాముల కల్యాణ వేడుకలకు ఆయన హాజరయ్యారు. అనంతరం ఆయాన మాట్లాడుతూ రూ.200 కోట్లతో భూగర్భ డ్రైనేజీ, ఫ్లై ఓవర్ టీ జంక్షన్ నిర్మాణం, లింగాపూర్ ఓపెన్‌కాస్టు భూముల్లో 500 మెగావాట్ల జల విద్యుత్ కేంద్రం స్థాపిస్తున్నానని, వచ్చే ఏడాది నాటికి రామగుండం పూర్వ వైభవం సంతరించుకుంటుందని పేర్కొన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ కోలహాలం శ్రీనివాస్‌రావు, ప్రధాన కార్యదర్శి తాటిపెల్లి శివప్రసాద్ సత్కరించారు. అనంతరం అదే ప్రాంగణంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదానం ప్రారంభించారు.

సామాజిక అణచివేతపై పోరాడాలి

గోదావరిఖని: మహనీయుల స్ఫూర్తితో సామాజిక అణచివేతపై పోరాటం చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక యూనియన్ కార్యాలయంలో ఆదివారం రాత్రి యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షుడు బీటీ రణదివే వర్ధంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో నాయకులు ఎరవెల్లి ముత్యంరావు, వేల్పుల కుమారస్వామి, మెండె శ్రీనివాస్, ఆరెపల్లి రాజమౌళి, తోట నరహరి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తుమ్మల రాజారెడ్డి

మహనీయుల స్ఫూర్తితో పోరాడాలి

సుల్తానాబాద్: మహనీయుల స్ఫూర్తితో పోరాడాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తాండ్ర అంజయ్య కోరారు. పట్టణంలోని పూసాల పెద్దమ్మ ఆలయం సమీపంలో భారత కార్మిక ఉద్యమ నిర్మాత, సీఐటీయూ వ్యవస్థాపక అధ్యక్షుడు రణదివే వర్ధంతి ఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో సీఐటీయూ గుమస్తాల సంఘం అధ్యక్షుడు మాతంగి రాజమల్లు, ఉపాధ్యక్షుడు వేగోళం శంకర్‌గౌడ్, గౌరవ అధ్యక్షులు పురం హరికిషన్‌రావు, వేగోళం అనిల్‌గౌడ్, రాజేశం, సత్యం, ప్రశాంత్, కుమార్, అఖిల్, వినయ్, బాషా, స్వామి తదితరులు పాల్గొన్నారు.

కార్మిక రాజ్యస్థాపనకు కృషి

మంథని: కామ్రేడ్ బీటీ రణదివే స్ఫూర్తితో కార్మిక రాజ్య స్థాపన కోసం పోరాటం కొనసాగిస్తామని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు అన్నారు. మంథనిలోని విద్యార్థి యువత కార్యాలయంలో ఆదివారం రణదివే వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు వేల్పుల కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.బిక్షపతి, సీపెల్లి రవీందర్, సహాయ కార్యదర్శి జి.జ్యోతి, జిల్లా కమిటీ సభ్యుడు బూడిద గణేశ్, నాయకులు ఆర్ల సందీప్, జి.సురేశ్ పాల్గొన్నారు.

అంబేడ్కర్ జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్‌గా శ్రీనివాస్ ఎన్నిక

సుల్తానాబాద్: అంబేడ్కర్ జయంతి ఉత్సవ కమిటీ మండల చైర్మన్‌గా కల్వల శ్రీనివాస్‌ను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా చిలుక రాజేశం, ప్రధాన కార్యదర్శి న్యాతరి శ్రీనివాస్, ముఖ్య సలహాదారులుగా న్యాతరి ప్రభాకర్, సంకనపల్లి లక్ష్మణ్, తిప్పారపు దయాకర్, ఆరెపల్లి ఇల్లారావు, ఆరెపల్లి రాహుల్, ఎద్దుల శంకర్, ఆశాడపు ముఖేష్, కనకం శంకర్, ఎనగందుల నాంపల్లి, మంథని రమేశ్, ప్రభాకర్, కల్వల సంజీవ్, ఆరెపల్లి హనుమంతు, మహంకాళి శంకర్, కలేగుర విజయ్‌కుమార్, విజయ్‌కుమార్, కనకం శంకర్, న్యాతరి దేవేందర్ ఎన్నికయ్యారు.

ఇనుముల సతీశ్‌కు మంత్రి అభినందనలు



సర్టిఫికెట్ అందుకుంటున్న సతీశ్

మంథని: సర్టిఫికెట్ ఆఫ్ ప్రాక్టీస్‌కు ఆల్ ఇండియా బార్ కౌన్సిల్ నిర్వహించిన పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన మంథనికి చెందిన హైకోర్టు న్యాయవాది ఇనుముల సతీశ్‌కు మంత్రి శ్రీధర్‌బాబు అభినందనలు తెలిపారు. హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయం చాంబర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో మంత్రి చేతుల మీదుగా ఆల్ ఇండియా బార్ కౌన్సిల్ పరీక్ష ఉత్తీర్ణత ధ్రువీకరణ పత్రం అందుకున్నారు.

ముగిసిన సింగరేణి కార్మికుల క్రికెట్ పోటీలు

గోదావరిఖని: ఆర్జీ–1 ఏరియా జీడీకే–1 గని కార్మికుల క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ముగిసింది. స్థానిక జవహర్‌లాల్‌నెహ్రూ స్టేడియంలో నిర్వహించిన పోటీల్లో ఆదేగనికి చెందిన ఏడు జట్లు పాల్గొన్నాయి. పోటీల్లో సీ రిలే జట్టు విజయం సాధించింది. రెండో స్థానంలో ఏ రిలే జట్టు నిలిచింది. గెలిచిన జట్టుకు రూ.15వేలు, రెండోస్థానంలో నిలిచిన జట్టుకు రూ.10వేల నగదు బహుమతి ఏఐటీయూసీ ఉపప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్ అందజేశారు.

సింగరేణి తొలితరం క్లర్క్ మృతి

గోదావరిఖని: సింగరేణి తొలితరం ఉద్యోగి కసిరెడ్డి సంజీవరెడ్డి(82) ఆదివారం కన్నుమూశారు. అనారోగ్యంతో బాధపడుతూ కరీంనగర్‌లోని ఓ ప్రయివేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. 42ఏళ్ల పాటు సంస్థలో పనిచేసిన సంజీవరెడ్డి 2003లో ఆఫీస్ సూపరింటెండెంట్‌గా ఉద్యోగ విరమణ పొందారు. సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు దండంరాజు రాంచందర్‌రావు వారి కుటుంబానికి సంతాపం తెలిపారు.

ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

జూలపల్లి: దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. శ్రీరామనవమిని పురస్కరించుకొని మండల కేంద్రంతో పాటు వడ్కాపూర్, కోనరావుపేట, తేలుకుంట గ్రామాల్లో సీతారాముల కల్యాణోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఆయన వెంట పీఏసీఎస్ చైర్మన్లు కొంజెర్ల వెంకటయ్య, వేణుగోపాలరావు, మాజీ ఎంపీపీ రమాదేవి, జెడ్పీటీసీ బొద్దుల లక్ష్మణ్, సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు నర్సింహయాదవ్, నాయకులు లోక జలపతిరెడ్డి, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు ఉన్నారు.



కల్యాణంలో ఎమ్మెల్యే విజయరమణారావు

ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం



రామగిరి: సెంటినరికాలనీలో..



మంథని: ఆవిర్భావ వేడుకల్లో నాయకులు

కమాన్‌పూర్: మండల కేంద్రంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవం ఆదివారం పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ వద్ద నాయకులు జెండా ఆవిష్కరించారు.

ఓదెల: మండలంలోని పొత్కపల్లి, ఓదెల, కొలనూర్, గుంపులలో బీజేపీ జెండా ఆవిష్కరించారు.

యైటింక్లయిన్‌కాలనీ: యైటింక్లయిన్‌కాలనీలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు.

మంథని: స్థానిక గాంధీచౌక్‌లో పార్టీ జెండా ఎగురవేసి స్వీట్లు పంచారు.

ఎలిగేడు: మండల కేంద్రంతోపాటు ధూళికట్ట, ముప్పిరితోట, సుల్తాన్‌పూర్, బుర్హాన్‌మియాపేట గ్రామాల్లో బీజేపీ జెండా ఆవిష్కరించారు.

జూలపల్లి: మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో బీజేపీ ఆవిర్భావ వేడుకలు జరిగాయి.

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 39వ డివిజన్ ఖాజీపల్లిలో పార్టీ రాష్ట్ర నాయకురాలు సోమరపు లావణ్య పార్టీ జెండా ఆవిష్కరించారు.



ఫెర్టిలైజర్‌సిటీ: ఖాజీపల్లిలో..

రామగిరి: సెంటినరికాలనీ తెలంగాణ చౌరస్తాలో జెండా ఆవిష్కరణ చేశారు.

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం మేడిపల్లి సెంటర్‌లో మండల అధ్యక్షుడు మిట్టపెల్లి సతీశ్‌కుమార్ ఆధ్వర్యంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మేరుగు హన్మంత్‌గౌడ్ జెండా ఆవిష్కరించారు.

సన్నబియ్యం కేంద్రం అందిస్తోంది



రేషన్‌షాపు వద్ద మోదీ ఫ్లెక్సీతో బీజేపీ నేతలు

గోదావరిఖనిటౌన్: ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం ద్వారా ప్రతీ పేదవాడికి 5కిలోల సన్న బియ్యం కేంద్ర ప్రభుత్వం ఉచితంగా అందజేస్తోందని బీజేపీ రామగుండం ఇన్‌చార్జి కందుల సంధ్యారాణి అన్నారు. పట్టణంలోని పలు రేషన్ షాపులను ఆదివారం ఆమె సందర్శించి లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. ప్రధాని నరేంద్ర మోదీ ఫ్లెక్సీ పెట్టాలని డీలర్లను డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం ఒక కిలో సన్నబియ్యం మాత్రమే ఇస్తూ మొత్తం ఆరుకిలోలు రాష్ట్ర ప్రభుత్వమే అందజేస్తోందని అసత్య ప్రచారం చేసుకుంటోందన్నారు. పార్టీ నాయకులు కోమళ్ల మహేశ్, కొండపర్తి సంజీవ్, మచ్చ విశ్వాస్, కందుల పోషం, ఆకాశ్, రంజిత్, కుర్ర రాజేందర్ పాల్గొన్నారు.